# అందరు ఉద్యోగుల సహకారంతోనే దేవస్థాన అబివృద్ధి: ఈఓ పెద్దిరాజు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్24,ప్రభాతవార్త**
శ్రీశైలక్షేత్రంలో అందరు ఉద్యోగుల సహాకారంతోనే దేవస్థాన అబివృద్ధి దోహదపడిందని శ్రీశైలదేవస్థానం ఈఓ దంతులూరి పెద్దిరాజు వ్యాక్యనించారు.కాగా మంఘళవారంనాడు బదిలీ అయి ఇతర దేవస్థానాలకు వెళ్తున్న 21 మంది ఉద్యోగులకు విడ్కోలు సమావేశంను ఈఓ పరిపాలన భవన సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది.బదిలీ అవుతున్న ఉద్యోగులందరితో ఆత్మయ సమ్మేళన సమావేశం నిర్వహాఇంచి ఘనంగా నత్కరించారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ ఉద్యోగులందరు పాలనపరముగా ఎంతో సమర్ధవంతంగా విధులను నిర్వర్తించడం జరిగిందని చెప్పారు.సమావేశ చివరలో బదిలీ అయిన సిబ్బందికి శ్రీస్వామివార్ల శేషవస్త్రం,ప్రసాదమును అందజేసారు.







## అకాలవర్షం..
## రైతన్న కలవరం..!

**కొత్తపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః**
కొత్తపల్లి మండలంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి రైతన్న కలవరం చెందుతున్నారు. ఎదురుపాడు గ్రామ సమీపంలో కుప్పచేసిన మొక్కజొన్నపై నీరు అగింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎదురుపాడు గ్రామ సమీపంలోని ఆరటితోటలో నీరు అగింది. దిగువ ప్రాంతాలకు వెళ్లె కాలువలు పూడీపోవడంతో పొలాల్లో నీరు అగుతున్నాయని పొలాల రైతులు ఆందోళన చెందుతున్నారు. కొత్తపల్లి ప్రధాన రహదారిపై వర్షపునీరు అగాయి. నందికుంట గ్రామంలో ప్రధాన రహదారిపై వర్షపునీరు నిలిచింది. అదే రహదారిపై సుమారు 20 గ్రామాల ప్రజలు ఆత్మకూరు పట్టణానికి రాకపోకలు సాగిస్తారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



## దేవదాయశాఖ ఉత్తర్వులు.. ఆ ఏఈఓకు వర్తించవా...?

**బదిలీ నిలుపుదలకు ముమ్మర ప్రయత్నాలా...?**

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్24,ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రక్షాళన దిశగా చెప్పట్టిన బదిలీల ప్రక్రియ,దేవదాయశాఖ ఉత్తర్వులు శ్రీశైలంక్షేత్రంలో విధులను నిర్వర్తించిన ఆ సహయ కార్యనిర్వ హణాదికారికి వర్తించవా..?అంటూ బదిలీ అవుతున్న ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది. దేవదాయశాఖ ప్రతిష్టతా త్మకంగా చెపట్టిన బదిలీల్లో సుమారు 22 మంది ఉద్యోగులను బదిలీలు ఇతర దేవస్థానాలకు మార్పు చేసే ప్రక్రియను సాగించింది.ఈక్రమంలోనే శ్రీశైలదేవస్థానం నుండి ఇతర దేవస్థానాలకు బదిలీలు చేసిన వారిని శ్రీశైలదేవస్థానం ఈఓ దంతులూరి పెద్దిరాజు రిలీవ్ చెస్తు స్థానికంగా ఉత్తర్వులను జారి చేయడం జరిగింది.అయితే ఇందులో కొసమేరుపు ఏమిటంటే ఓ సహయ కార్యనిర్వహాణాదికారి హోదలో ఉన్న వ్యక్తి బదిలీ నిలుపుదల చేసుకునేందుకు పలుకు బడిని ఉపయేగించి పైరవీలకు పాల్పడుతున్నట్లు క్షేత్ర ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది .దేవదాయశాఖ ఉత్తర్వులను గౌరవిస్తు ఉద్యోగులంతా రిలివ్ ఉత్తర్వులను తీసుకుంటుంటే ఆ ఏఈఓ మాత్రం రిలివ్ అయ్యే ఉత్తర్వులను తీసుకోకుండా పైరవీలకు పాల్పడడం ఎంత వరకు సమంజసం అంటున్నారు కొందరు ఉద్యోగులు.అ అధికారిపై క్షేత్రంలో గతంలో పలు ఆరోపణలు వెల్లువేత్తిన సంఘటనలు కూడా లేకపోలేదు.ఈ నేపధ్యాంలోనే ఆరోపణలు ఎదుర్కోంటున్న ఆ ఉద్యోగిపై దేవదాయశాఖ అధికారులు విచారణలు కూడా జరిపినట్లు విశ్వసనీయ సమాచారం.బదిలీని నిలుపుదల చేసుకొవాలని ముమ్మర ప్రయాత్నాలకు పాల్పడుతున్న ఉద్యోగికి కూడా దేవదాయశాఖ నిబందనల వర్తించేలా దేవదాయశాఖ ఉన్నాతాది కారులు చర్యలు చెప ట్టాలని బదిలీ అవుతున్న కొందరు ఉద్యోగులు కొరుతున్నారు.



## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.2.94 కోట్లు



**మంత్రాలయం, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:**
దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో సెప్టెంబర్ నెలకు గాను రూ.2,94,57,810 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ వెంకటేష్‌జోషి మంగళవారం విలేకరులకు తెలిపారు.28 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు.ఇందులో బంగారం 70.500 గ్రాములు,వెండి 1240 గ్రాములు భక్తులు కానుకల రూపంలో సమరి ్పంచి నట్లు వెల్లడించారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.



## ఆ జాడలు పులివి కావు...!

**- పులి పిల్లలు..**
**- మళ్లీ కనబడితే సమాచారం ఇవ్వండి..**
**- రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి**

**గడివేముల, సెప్టెంబర్24, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన గడివేములలో సోమవారం సాయంత్రం జమాల్ రైస్ మిల్లు వెనకాల పులి పిల్లలు సంచరిస్తున్నాయని కొంతమంది వ్యక్తులు పాణ్యం రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మికు సమాచారం ఇచ్చారు. వెంటనే రేంజ్ ఆఫీసర్ మరియు సిబ్బంది పులి పిల్లలు సంచరిస్తున్నాయన్న ప్రదేశం, చుట్టుపక్కల ప్రదేశాలను సోమవారం రాత్రి వరకు పరిశీలించారు. ఎలాంటి ఆనవాళ్లు లభించలేదన్నారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరిశీలించగా కొన్ని పాదముద్రలు లభించగా, అవి పులి పిల్లలవి కాదని కుక్కవి అని నిర్ధారణ చేసినట్లు తెలిపారు. ఒకవేళ పులి పిల్లలు ఎవరికైనా అగుపడినట్లయితే వెంటనే తమ సెల్ నం.9676775576కు సమాచారం ఇవ్వాలని రేంజ్ ఆఫీసర్ కోరారు. ఏ సమయమైనా కానీ తాము అందుబాటులో ఉంటామన్నారు. ఆపరేషన్ చిరుతలో బీట్ ఆఫీసర్లు కలాంబాషా, జమాల్‌వలీ, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

## కొసనాపల్లిలో వివాహిత ఆత్మహత్య



**వెల్దుర్తి, సెప్టెంబర్24,ప్రభాతవార్త**
మండలంలోని చెరుకులపాడు గ్రామపంచాయతీ కొసనాపల్లి గ్రామంలో వివాహిత ఈడిగ మహేశ్వరి(24) వాస్మల్ పాయిజన్ త్రాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల మేరకు కడప టౌన్‌కు చెందిన ఈడిగ పద్మావతి తన కుమార్తె ఈడిగ మహేశ్వరిని వెల్దుర్తి మండలం కొసనాపల్లికి చెందిన ఈడిగ మధుగౌడ్ (ప్రస్తుతం వెల్దుర్తి ముత్తూట్ ఫైనాన్స్)లో ఉద్యోగికి ఇచ్చి గత 2 సంవత్సరాల కిందట కట్నకానుకలు ఇచ్చి వివాహం చేశారు.అయితే తమ కుమార్తెకు పిల్లలు కలగక పోవడంతో జీవితంపై విరక్తి చెంది అర్ధరాత్రి 1.30 నిమిషాలకు వ్యాస్మల్ పాయిజన్ త్రాగి ఆత్మహత్య చేసుకుందని అత్తింటి వారు ఫోన్ చేశారన్నారు.మహేశ్వరిని అత్తింటి వారు వెల్దుర్తి సిహెచ్‌సికి అర్ధరాత్రి తీసుకొని రాగా వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు తెలిపారన్నారు.దీంతో ఆమె కుటుంబసభ్యులతో కలిసి వెల్దుర్తికి ఉదయం చేరుకొని వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.తల్లి ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

## సీఎం చంద్రబాబు పై.. ఎమ్మెల్యే విరూపాక్షి వ్యాఖ్యలు తగవు

**- ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్**

**ఆలూరు రూరల్, సెప్టెంబర్24, ప్రభాతవార్త:**
తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న వస్తున్న ఆరోపణల్లో వాస్తవాలు లేవని సమర్ధించుకోవడం ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షికి తగదని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. మంగళవారం ఆలూరు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ తిరుపతి లడ్డూలో నెయ్యికి బదులు పశువుల కొవ్వు కలుపుతున్నారని నిర్ధారించారన్నారు. ఈ విషయం పై ఎమ్మెల్యే విరూపాక్షి ముఖ్యమంత్రి చంద్రబాబాబు నాయుడు పై విమర్శలు చేయడం సరికాదన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మా నాయకుడు చంద్రబాబు నాయుడును విమర్శించే అర్హత విరూపాక్షికి లేదన్నారు. ఆలూరు అభివృద్ధి పై జర్నలిస్ట్‌లు నిర్వహించిన సెమినార్‌కు బాధ్యతగా పదవిలో ఉన్న విరూపాక్షి హాజరై సమస్యల పై చర్చించకుండా తిరుపతిలో ఉంటూ కేవలం వారికి అనుకూలమైన ఛానల్, పత్రికల్లో మాత్రం చంద్రబాబు విమర్శించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు పై విమర్శలు చేస్తేలు సహించమని ఆయన హెచ్చరించారు. వంద రోజుల్లో మేలు చేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వం పై బురద జల్లచడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల టీడీపీ కన్వీనర్ అశోక్ యాదవ్, మీసేవ రాము, కొమ్ము రామాంజి, కిట్టు, ఆరికెరి వలి, గోపి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర విత్తనాభివృద్ధిసంస్థ చైర్మన్‌గా 'దర్మారం'

**: అనుకున్నట్టే సుబ్బారెడ్డిని వరించిన స్టేట్ ఛైర్మన్ పదవి**
**: డోన్ నియోజకవర్గం అంతటా అంబరం అంటిన సంబరాలు**
**: అంచెలంచెలుగా ఎదిగిన నిత్యకృషీవలుడు 'దర్మారం'**
**: కోట్ల-కెయి వర్గాలకు మింగుడుపడని 'చంద్రబాబు' నిర్ణయం**
**: దర్మారం సంబరాలకు 'కోట్ల-కెయి'లు దూరం.. దూరం...**





**డోన్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**
డోన్ నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి జిల్లాలోనే పరిచయం అక్కర్లేని పేరు దర్మారం సుబ్బారెడ్డి. గత మూడు సంవత్సరాలకు పైగా ఉమ్మడి జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో తరచూ విన్పిస్తుండేపేరు అది. టిడిపి నేతలతోపాటు అధికారంలో ఉండగా వైసిపి నేతల నాలుకలపై సైతం సుబ్బారెడ్డి పేరు తరచూ నానుతూనే వచ్చింది. ఇందుకు గల కారణాలు ఏవైనప్పటికి ఎన్ని ఉన్నప్పటికి ఒక్కటి మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు. అదే దర్మారం ఎక్కడవున్నా...ఏ పార్టీలో ఉన్నా...ఎవరి పంచన రాజకీయం చేసినా...ఆయన కమిట్మెంట్, అంకితభావం, ప్లానింగ్..అన్నింటికి మించి కావాలనుకున్నదాన్ని సాదించేందుకు ఆయన పడే తాపత్రయం..కష్టం. అందుకే దర్మారంను రాజకీయ నేతలు మొదలుకుని సామాన్యుడివరకు రాజకీయాల్లో 'నిత్య కృషీవలుడు' అన్న బిరుదాంకితాన్ని సుబ్బారెడ్డికి కట్టబెట్టేసారంటే అతిశయోక్తికాదు. గత ఎన్నికలకు ముందు టిటిపి డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వుండటం అందుకోసం మూడేళ్లుగా పార్టీని నియోజకవర్గంలో తారాస్థాయికి తీసుకెల్లడం చివర్లో అభ్యర్థిని మార్చడంతో ఒకింత ఆయన అభిమానుల్లో నమ్మకం సన్నగిల్లింది. అయితే కూటమి ప్రభుత్వం..

2లో

## గుండె వ్యాధుల పట్ల అవగాహన.. అవసరం

**- జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా**

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః**
గుండె వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత ్సవం అవగాహన కార్యక్రమం నిర్వహించనున్న సందర్భంగా జిల్లా కలెక్టరు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం శరీరానికి అనువైన వ్యాయామం, దుర అలవాట్లకు దూరంగా ఉండడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రస్తుత కాలంలో గుండెజబ్బులు పెరుగుతున్న నేపథ్యంలో గుండె ఆరోగ్యం పట్ల అవగాహన చాల అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఈనెల 29వ తేదిన కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిపుణులైన డాక్టర్లు గుండె వ్యాధులు రావడానికి కారణాలు, రాకుండా ఏ జాగ్రత్తలు తీసుకోవాలి తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. హార్ట్ ఫౌండేషన్ సెక్రెటరీ డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ కర్నూలు హార్ట్ ఫౌండేషన్ 2002 సంవత ్సరంలో మొదలుపెట్టడం జరిగిందని అప్పటి నుండి క్రమం తప ్పకుండా ప్రతి సంవత ్సరం సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. అత్యుత్తమ సేవలు అందించిన డాక్టర్ డి.రాజశేఖర్, ప్రొఫెసర్ అఫ్ కార్డియాలజి శ్రీవెంకటేశ్వర ఇన్స్ ట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ తిరుపతి వారికి ఈసంవత ్సరం ఔట్ స్టాండింగ్ పర్సన్ అఫ్ ది ఇయర్ అవార్డును కర్నూలు హార్ట్ ఫౌండేషన్ తరుపున అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హార్ట్ ఫౌండేషన్ వైస్ ప్రసిడెంట్‌లు కల్కూరి చంద్రశేఖర్, డా.భవాని ప్రసాద్, ట్రెజరర్ రాముడు, సభ్యులు శర్మ, లక్ష్మణ్, వాసుదేవ మూర్తి, ప్రహ్లాద్, జగన్నాధ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ చంద్రపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన మహిళలు

**- అసభ్య పదజాలంతో దూషించిన కానిస్టేబుల్ ఆరోపణలు**
**- మర్డర్ కేసు ఓపెన్ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న స్థానిక కానిస్టేబుల్**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః** తమకు అన్యాయం జరిగిందని కొండంత ఆశతో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన ఇద్దరి మహిళలపై స్థా నిక కానిస్టేబుల్ అసభ్యకరంగా ప్రవర్తించి అవమానాలకు గురిచేయడంతో పాటు తాను చెపి ్పనట్టు నడుచుకోకపోతే మర్డర్ కేసు ఓపెన్ చేసి జైలుకు పంపుతానని బెదిరింపులకు గురిచేస్తున ్నట్లు మద్దికెర కానిస్టేబుల్‌పై ఆ పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈమేరకు సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి మద్దికెర మండలానికి చెందిన నాగలక్ష్మి, లింగమ్మలు చేరుకొని కానిస్ట ేబుల్ ప్రవర్తించిన తీరుపై ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదిన వారిపై అదే ప్రాంతానికి చెందిన ఆరుగురు వ్యక్తులు దాడిచేయగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసేందుకు ఎస్ఐని కలువగా ఎస్ఐ 22వ తేది వరకు పోలీస్‌స్టేషన్‌కు తిప్పి కేసు పెట్టాలని పలుమార్లు వేడుకున్నా ఆయన కేసు రాసుకోలేదు.తమకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ముందు మహిళలు కన్నీరు మున్నీరు అయ్యారు. మహిళలు అని కూడ చూడకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు స్టేషన్ దగ్గర ఉన్న కేసు రాసుకోలేదన్నారు. తమపై దాడిచేసిన గోవిందు, రాదక్క, లక్ష్మన్న, భగత్, సరోజ, కోదండరాములపై వెంటనే కేసు నమోదు చేసి తమకు న్యాయం చేసి అసభ్యకరంగా ప్రవర్తించిన కానిస్ట ేబుల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## లడ్డుప్రసాదాన్ని కల్తీకి పాల్పడిన జగన్‌రెడ్డిని దేశ బహ్కిరణ చేయాలి

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వరు**



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః**
ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ఎంతో ప్రీతిపాత్ర మైనటువంటి లడ్డు ప్రసాదాన్ని మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అపవిత్రం చేసినందుకు ప్రపంచంలో ఎంతోమంది హిందూవుల మనోభావాలు దెబ్బతీసి అపవిత్రం చేసినందుకు వారిని దేశబహిస్కరణ చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈసందర ్భంగా జిల్లా తెలుగుయువత ఆధ్వర్యంలో ఎస్ అబ్బాస్, సోమిశెట్టి నవీన్, పిజి గోపినాధ్, నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో జగన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమానికి హాజరయిన సోమిశెట్టి మాట్లాడుతూ వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న జగన్‌మోహన్‌రెడ్డి ఐదు సంవత ్సరాల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఇది చాలదన్నట్లుగా కాసులకు కక్కుర్తిపడి సాక్షాత్తు తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదంలో వాడే నెయ్యిలో కల్తీకి అద్యుడయ్యాడన్నారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు లడ్డు ప్రసాదంపై ఎన్‌డిడిబి ఇచ్చిన నివేదికను తప్పుపట్టడమే కాక ముఖ్యమంత్రి చంద్రబాబుపై నిందలు వేస్తున్నా రని విమర్శించారు. ఇలాంటి దుస్సా హసానికి మరొకరు పాల్పడకుండా ఉండాలంటే వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిపై సిబిసిఐడి విచారణ జరిపించి కఠినంగా శిక్షపడేలా చూడాలన్నారు. అదేవిధంగా గతంలో టిటిడి చైర్మన్లుగా పనిచేసిన వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకం రెడ్డి, అప్పటి ఈఓ ధర్మారెడ్డిలపై ప్రభుత ్వ పరంగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాల న్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కురువ పరమేష్, రమణమ్మ, డి జేమ్స్, సత్రం రామకృష్ణుడు, గున్నా మార్క్, రవికుమార్, చంద్రశేఖర్, పాల్‌రాజ్, స్వామిరెడ్డి, బేతం కృష్ణుడు, మోతిలాల్, విజయలక్ష్మి, రామకృష్ణ, జనసేన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్వయంతో కల్గి ఉండాలి

**- కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్**
**- క్రిష్ణగిరి పోలీస్‌స్టేషన్‌ను,చెరుకులపాడులో పికెట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ...**

**వెల్దుర్తి,సెప్టెంబర్24,ప్రభాతవార్త :** ప్రజల సమస ్వయంతో సత్సంబంధాలు కల్గి ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పోలీసు సిబ్బందికి సూచించారు.క్రిష్ణగిరి పోలీస్‌స్టేషన్‌ను,వెల్దుర్తి మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన చెరుకులపాడు పికెట్‌ను మంగళవారం రాత్రి జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు.రౌడీషీట్స్,సస్పెక్ట్ షీట్స్,హిస్టరీ షీట్స్‌లను,రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఫ్యాక్షన్ గ్రామాల గురించి ఆరా తీశారు.ఆయా గ్రామాల పరిస్థితి గురించి అడిగి తెలుసుకునా ్నరు.సైబర్ నేరాలకు గురి కాకుండా ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఎస్సై,పోలీస్‌సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.అప్రమత్తంగా ఉండాలన్నారు.నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు.ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్‌తో పాటు సిఐలు ప్రసాద్,మధుసూధన్‌రావు,క్రిష్ణగిరి ఎస్సై కె.మల్లికార్జున తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర విత్తనాభివృద్ధిసంస్థ చైర్మన్‌గా 'దర్మారం'

**(మొదటి పేజీ తరువాయి ) :** ఏర్పడిన తర్వాత ఏదో ఒక పదవి వస్తుందన్న ఆశతో సుబ్బారెడ్డి వర్గీయులు ఎదురుచూస్తేనే ఉన్నారు. తప్పక తమ కష్టాన్ని చంద్రబాబు గుర్తిస్తారన్న నమ్మకంతోనే స్థానిక రాజకీయాలు వారికి కలిసి రానప్పటికి అధిష్టానం అయిన చంద్రబాబుపై నమ్మకాన్ని బలంగానే పెట్టుకున్నారు. అందరి ఆలోచనలు, అంచనాలు, అభిప్రాయాలకు అనుగుణంగా ఎట్టకేలకు రాష్ట్రస్థాయి పదవి దర్మారం సుబ్బారెడ్డిని మంగళవారం చంద్రబాబునాయుడు ప్రకటించిన ఛైర్మన్‌ల మొదటి జాబితాలోనే సుబ్బారెడ్డికి చోటుదక్కడంతో ఆయన వర్గీయుల్లో ఆనందానికి అవదుల్లేకుండా పోయాయి.

**కట్టలుతెంచుకున్న 'దర్మారం' వర్గీయుల ఆనందం:** ఎపి స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా దర్మారం సుబ్బారెడ్డిని నియమించినట్లు మంగళవారం టిడిపి ప్రభుత్వం అధికారికంగా జాబితాను వెలువరించింది. దీంతో సుబ్బారెడ్డిని ఎంపిక చేసారన్న విషయం తెలియగానే ఆయన అభిమానులు, వర్గీయుల్లో సంబరాలు అంబరాన్నంటాయి. డోన్ పట్టణంతోపాటు ప్యాపిలి, డోన్, బేతంచెర్ల మండలాల్లో ఆయన వర్గీయుల ఆనందానికి అవదుల్లేకుండా పోయాయి. గత వందరోజులుగా స్తబ్దతగావున్న ఆయన వర్గీయుల్లో సంబరాలు ఒక్కసారిగా కట్టలు తెంచుకున్నయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్న ఆనందం కంటే స్థానిక రాజకీయాలు తమకు గిట్టడం లేదన్న బాధను ఆయన వర్గీయులు గత వందరోజులుగా మదనపడుతూ బయటపడలేని పరిస్థితిల్లో మిన్నకుండిపోయారు. అయితే తమ అభిమాననేతకు పదవి దక్కిందన్న ఆనందంతో అన్ని అవరోదాలను పక్కనబెట్టి సంబరాలు చేసుకుంటూ ఏకంగా రోడ్లెక్కారు. మోటారు బైకులతోపాటు పట్టణమంతటా ర్యాలీలు నిర్వహిస్తూ పురవీదుల్లోనూ, బస్టాండ్ కూడలిలో పెద్దపెట్టున బాణంసంచాను పేల్చి తమ ఆనందాన్ని చాటుకున్నారు. అంతేగాకుండా దర్మారం సోదరులు చిన్నానాగిరెడ్డి, ఆయన తనయులు టిడిపి యువ నాయకులు మన్నె గౌతంరెడ్డి, భరత్‌రెడ్డి, చాటకొండ శ్రీనివాసులు తదితరులు ఏకంగా పురువీదుల్లోని సామాన్య ప్రజానీకానికి సైతం మిటాయిలను పంచిపెడ్తూ సంబరాలు చేసుకున్నారు.

**నిజంగా నిత్యకృషీవలుడే ఈ 'దర్మారం'** : విద్యార్థిదశను మొదలుకుని దర్మారం సుబ్బారెడ్డి నిత్యకృషీవలుడిగా అంచెలంచెలుగా ఎదుగుతూనే వస్తున్నాడు. ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్‌గా డోన్ డిగ్రీ కాలేజీలో రాజకీయాలను పరిచయం చేసుకున్న ఆయన అప్పటినుంచి మొదలుకుని ఏరోజుకూడా రాజకీయాల్లో ముందుచూపే కాని వెనుతిరిగి ఏనాడు చూడలేదు. ఫ్యాక్షన్ రాజకీయాలతో వేల్లూనుకుపోయిన డోన్ రాజకీయాల్లో విద్యార్థి దశ ముగిసిన వెంటనే కరదుకట్టిన పాలిటిక్స్‌లో సైతం కోట్ల కుటుంబానికి వెన్నుదన్నుగా వుంటూ 1993నుంచే తన రాజకీయ పాచికలను పారించారనడంలో సందేహం లేదు. అప్పట్లో అంటే దాదాపుగా 2004లో కోట్ల సుజాతమ్మ ఎంఎల్‌ఏగా కాంగ్రెస్‌పార్టీ తరుపున ఎన్నికయ్యేంతవరకు ఆ పార్టీకి కేరాఫ్ అడ్రస్ ఏదైనా వుందా అంటే అది ఒక్క సుబ్బారెడ్డి ఆఫీస్ మాత్రమే. అప్పట్లో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని తన కార్యాలయంపై దాడులు చేసినప్పటికి ప్రాణాలకు తెగించి సైతం కోట్ల కుటుంబాన్ని, నమ్ముకున్న పార్టీని నడిపంచడంలో వెనుకంజవేయలేదు. అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం దగ్గరినుంచి తిరిగి వైకాపాలోకి వెల్లడం మళ్లీ టిడిపిలోకి తన ప్రస్తానం మారినప్పటికి ఏరోజుకూడా రాజకీయాలనుంచి ఆయన నిష్క్రమించలేదు సరికదా ఎంతగా తనను ఇబ్బందులు పెడితే అంతకు రెట్టింపు కృషితో అధిష్టానంవద్ద అభిమానాన్ని చూరగొంటూ తన ప్రయాణాన్ని ముందుకు సాగిస్తూనే వచ్చారు. అప్పట్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మొదలుకుని తాజా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోపాటు ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం సుబ్బారెడ్డి పార్టీకోసం పడిన కష్టాలను ప్రస్తుతించక మానడంలేదు. ఈనేపథ్యంలోనే డోన్ బహిరంగసభలో పబ్లిక్ మీటింగ్‌లో జనం సాక్షిగా చంద్రబాబు మాట్లాడుతూ సుబ్బారెడ్డికి రాష్ట్రంలోనే సముచిత స్థానం కల్పిస్తానన్న హామీని సైతం ఇవ్వక తప్పలేదు. అంతలా పార్టీకోసం శ్రమించారన్న నమ్మకాన్ని చంద్రబాబుకు దర్మారం కల్పించారన్నదే తేటతెల్లమవుతోంది. ఇదిలావుండగా కొసమెరుపు ఏమిటంటే సుబ్బారెడ్డికి స్టేట్ ఛైర్మన్ పదవి వరించిందన్న ఆనందాన్ని పంచుకునేందుకు కోట్ల కెయి వర్గీయులు ససేమిరా దూరం దూరం అన్నారు. ఏ ఒక్కరుకూడా పదవి పట్ల నోరు మెదపకపోయినప్పటికి ఆయన వర్గీయులు చేసిన సంబరాల్లో ఏ ఒక్కరు పాల్గొనకపోవడం పట్ల నియోజకవర్గ ప్రజల్లో 'టిడిపిలో రెండు కుంపట్లు' అన్న సంకేతాలను ఇవ్వకనే ఇచ్చినట్లు అయ్యింది.

**అందరికీ కృతజ్ఞతలు: సుబ్బారెడ్డి**

పదవి వచ్చిన సందర్భంగా దర్మా రం మాట్లాడుతూ దైవసమానులైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితోపాటు, మంత్రులు నారా లోకేష్, పవన్‌కళ్యాణ్, జిల్లాకు చెందిన మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, మంత్రి ఫరూక్, స్థానిక ఎంఎల్‌ఏ కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంఎల్‌ఏలు భూమా అఖిలప్రియ, గౌరు చరితమ్మలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

# ఈ-పంటలో నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే పథకాల లబ్ధి



**నంద్యాల టెక్కె, 24 సెప్టెంబరు, ప్రభాతవార్త:** ఈ-పంటలో నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాల లబ్ధి చేకూరుతుందని నంద్యాల జిల్లా వ్యవసాయాధికారి వై.వీ.మురళీకృష్ణ పేర్కొన్నారు. నంద్యాల మండలంలోని మునగాల, రాయమాల్పురం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావు ఆధ్వర ్యంలో మంగళ వారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నామని, రైతులు భూసార ఆధారిత ఎరువుల వాడకం వల్ల రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఏడీఏ రాజశేఖర్, ఏఒ ప్రసాదరావులు మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద రైతులు తాము వేసిన పంటలను ఈ-పంటలో నమోదు చేయించుకోవాలని, ఎరువులను కొనుగోలు చేసేటప్పుడు తప్పక రశీదు తీసుకోవాలని సూచించారు. ఉద్యానవనశాఖ అధికారి శ్రీధర్, ఏఈఓలు మణి మోహన్‌రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**– గెలుపోటములు సమానంగా స్వీకరించాలి – ఎంఈవో స్వరూప**



**బనగానపల్లె, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** విద్యార్థులు ఆటల పోటీల్లో గెలుపోటములకు నిరుత్సాహ పడక విజయానికి కృషి చేయాలని బనగానపల్లె ఎంఈవో పి.స్వరూప అన్నారు. మండలంలోని పలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బనగానపల్లె మండల స్కూల్ గేమ్స్ అండర్-14 బాలబాలికల ఎంపిక పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె మండల ఎంఈవో-1, ఎంఈవో-2 పి.స్వరూప మరియు ఎం.శ్రీనివాసులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరి శంకర్, మండల కో ఆర్డినేటర్ జి.శ్రీనివాసులు, సురేంద్ర, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మధు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ విద్యార్థులు ఓటమిని అంగీకరించి విజయానికి చేరువలో ఉండాలని అండర్-14 బాలబాలికలకు తెలియజేశారు. క్రీడాకారులందరూ మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించాలని వారు తెలిపారు. వ్యాయమా ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని, మిమ్మల్ని క్రీడాకారులుగా తయారుచేసి మండలస్థాయి టోర్నమెంట్‌కు జట్టుగా తీసుకుని వచ్చి మిమ్మల్ని ఉన్నతమైన స్థానంలో నిలుపుతారన్నారు. వ్యాయమా ఉపాధ్యాయులు సేవలు ఎనలేనివన్నారు. విద్యార్థులు చదువు, క్రీడలను సమానంగా తీసుకుని ప్రతి రోజు వ్యాయమం రెండు గంటలు తప్పనిసరిగా చేసి ఏదో ఒక క్రీడను ఆస్వాదించి ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు తెలిపారు. జిల్లాస్థాయి, రా ష్ట్రస్థాయిల పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాయమా ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ

**– రహదారికి మట్టిని తొలించి ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు స్వయంగా రంగంలోకి దిగిన ఆలూరు ఎస్ఐ**



**ఆలూరు రూరల్, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా రహదారి పై రాకపోకలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి స్వయంగా తానే రంగంలోకి దిగి తన సిబ్బందితో కలిసి ఆలూరు ఎస్ఐ నరసింహులు రోడ్డు పై నిలిచిన వర్షపు నీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు చర్యలకు పూనుకున్నారు. ఆలూరు -హోళగుంద రహదారి పై వర్షపు నీరు నిలుస్తుండడంతో వాహనదారులు, పాదచారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పలు పత్రికల్లో రావడం జరిగింది. దీన్ని తెలుసుకున్న ఆలూరు ఎస్ఐ నరసింహులు స్పందించి తన సిబ్బందితో దాదాపు పది ట్రిప్పుల ఎర్రమట్టిని తొలించి స్వయంగా ఎస్ఐ మట్టితో గుంతలను పూడుస్తూ ఔరా అనిపించుకున్నారు. ఈనెల ఎల్లార్తి శేషావలి, షాషావలి ఉరుసు, వచ్చే నెలలో జరిగే మాలమల్లేశ్వరస్వామి బన్నీ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు ఆలూరు-దేవరగట్టుకు రహదారిని నిర్మించాలంటూ ప్రజలు కోరుతున్నారు. ఈ అధికారిని చూసి మిగతా అధికారులు విధుల పైనే కాకుండా ప్రజల సమస్యల పై దృష్టిసారించి వారి సమస్యలను ఏదో ఒక రూపంలో పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పాములపాడు ఎంపీడీఓగా చంద్రశేఖర్

**పాములపాడు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః** పాములపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం జిల్లా పరిషత్ సిఈఓ నారసరెడ్డి ఎంపీడిఓ బదిలీల్లో భాగంగా ఉత్తరు ్వలు జారీచేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడిఓ గోపికృష్ణ జూపాడుబంగ్లా మండలానికి బదిలీపై వెళ్లారు. కోడుమూరులో పనిచేస్తున్న చంద్రశేఖర్ బదిలీపై పాములపాడుకు వచ్చారు. త్వరలోనే ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

# ఏపీ సివిల్ సప్లయి కార్పొరేషన్ మెంబర్‌గా మహేష్ నాయుడు



**కొత్తపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మంగళవారం నామినేటెడ్ పోస్టుల అభ్యర్థుల జాబితా విడుదల చేసింది. ఈజాబితాలో నందికొట్కూరు నియోజకవర్గం నుంచి ఏపీ సివిల్ సప్లయి కార్పొరేషన్ మెంబర్‌గా మహేష్ నాయుడును నియమించారు. ఆయన నియామకం పట్ల కొత్తపల్లి టిడిపి నాయకులు కే శివారెడ్డి, రామచంద్రారెడ్డి పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు

# సాగుఖర్చులు తగ్గించి.. నాణ్యమైన దిగుబడి పెంపే పొలం పిలుస్తోంది ఉద్దేశం



**కొత్తపల్లి , సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః** రైతులకు పంట సాగు ఖర్చులు తగ్గ ంచి నాణ్యమైన దిగుబడి అందించడమే పొలం పిలుస్ో ంది ఉద్దేశమని జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి కె హేమలత, మండల వ్యవసాయ అధికారి కె మహేష్ అన్నారు. వారు మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం నందు పొలం పిలుసో ంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సిబ్బంది పొలంబాట పట్టి రైతులతో మమేకమై సాంకేతిక సేవలు చేస్తామన్నారు. రైతుల సందేహాలను నివృత్తిచేస్తు రైతుల ఆదాయాన్ని పెంచడమే పొలం పిలుసో ంది ముఖ్య ఉద్దేశమన్నారు. వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు గ్రామానికి వచ్చి రైతులతో సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయి సందర్శన ద్వారా రైతులకు సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. ప్రతిరైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమానికి అతిథులుగా గ్రామ సర ్పంచ్ లక్ష్మీదేవి, జడ్పీటిసి సభ్యులు సోమల సుధాకర్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, క్ల స్టర్ ఇంచార్జీ లింగస్వామి గౌడ్, మోహన్, నాగేశ్వర్‌యాదవ్, అయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి



**కొత్తపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః** పాఠశాల సిబ్బంది విద్యార్థుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడిఓ మేరి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను సర్పంచ్ లక్ష్మీదేవితో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఎంపీడిఓ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల పాఠశాల సిబ్బంది జాగ్రత్తగా వ్యవహారించాలన్నారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. పాఠశాలలో మండలంలోని కొక్కెరంచ గ్రామానికి చెందిన దరణి అనే విద్యార్థినికి గత ఆదివారం డెంగీ లక్షణాలు ఉన్నట్లు తెలిసిందన్నారు. దీంతో పాఠశాలను సందర్శించి పరిసరాల పరిశుభ్రత కోసం దోమల నివారణకు రసాయనాలు పిచికారి చేయించామని, నీటిని క్లోరినేషన్ చేయించామన్నారు. అదేవిధంగా మధ్యాహ్నభోజన పథకం అమలయ్యే విధానాన్ని పరిశీలించారు. విద్యార్థిని ఆరోగ్యంపై విచారించారు. ఈవిషయంపై ప్రిన్సిపాల్ కృష్ణబాయిని వివరణ కోరగా గత ఆదివారం విద్యార్థినికి జ్వరం రావడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామన్నారు. వారు అమ్మాయి తీసుకెళ్లి గోకవరం పిహెచ్‌సిలో బ్లెడ్ టెస్టు చెయించగా తెల్లరక్తకణాలు తగ్గుతున్నాయని చెప్పారన్నారు. అక్కడి నుంచి ఆత్మకూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో విద్యార్థినికి వైద్యం అందించారని అక్కడి నుండి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి అక్కడ కూడ వైద్యం చేయించారన్నారు. ప్రస్తుతం అమ్మాయి కొలుకుందని వివరించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి చిన్నస్వామి తదితరులు ఉన్నారు.

# సంక్షోభంలోను...సంక్షేమ పథకాలు



**కొత్తపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః** సంక్షోభంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన మాటకు నిలబడి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని వీరాపురం గ్రామ సర ్పంచ్ సరస్వతి అన్నారు. ఆమె మండలంలోని వీరాపురం గ్రామంలో 100 రోజుల్ ్ల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామిలన్నింటిని అమలు చేసేందుకు సిఎం కృషిచేస్తున్నారని ఇందులో కొన్నింటిని ఇప్పటికే పూర్తిచేశారన్నారు. డ్వాక్రా మహిళలకు అండగా నిలిచి అడిగినంత రుణాన్ని అందజేసేందుకు సిఎం ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. అనంతరం ఇంటింటికి స్టిక్కర్లను అతికించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కే శివారెడ్డి, రామచంద్రారెడ్డి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కర్నూలులో హైకోర్టుబెంచి ఏర్పాటుకు నిర్ణయం



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః**

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మంగళవారం జిల్లా కోర్టు దగ్గర కర్నూలు పార్లమెంటు టిడిపి లీగల్‌సెల్ అధ ్యక్షులు కె.ఈ జగదీష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు దాశెట్టి శ్రీనివాసులు, రాష్ట్ర లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, పార్లమెంటు లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, న్యాయవాదులు కృష్ణమూర్తి, రవికాంత్, మోహన్ బాబు, మద్దిస్, కృష్ణుడు, హరినాథ్ చౌదరి, రామచంద్ర నాయుడు, నాగభూషన్ నాయుడు, తిరుపతయ్య, గోవింద్, అన్వేష్, రామనాయుడు, రమేష్, విక్రం, గణేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌బాల్,సెపక్‌తక్రా పోటీల్లో క్రీడాకారులు రాణింపు



**మంత్రాలయం,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** గత శనివారం కర్నూల్‌లో జరిగిన స్కూల్ ఫెడరేషన్ గేమ్ ్స పోటీల్లో మంత్రాలయం విధ్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం హంపయ్య మంగళవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు పుట్‌బాల్, సెపక్‌తక్రా పోటీల్లో విధ్యార్థులు రాణించారన్నారు.ఇందులో అండర్-14 ఫుట్‌బాల్ విభాగంలో లలిత,ముస్కాన్,పద్మశ్రీ,వరుణ్‌గౌడ్ అండర్-14 సెపక్‌తక్రా పోటీల్లో రామానాయుడు అండర్-17 సెపక్‌తక్రా విభాగంలో మైబూనా,మురళి తదితర 9 మంది క్రీడాకారులు ఉన్నతంగా రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలియజేశారు.క్రీడల్లో రాణించిన విద్యార్థులను పాఠశాల పిఈటి నరసింహరాజు ఉపాధ్యాయులు నాగభూషణం,రామన్న,చంద్రశేఖర్, గోపాల్,సుభాషిణి,పుష్పలత, సంధా ్యరాణి ప్రత్యేకంగా అభినందించారు.

# బోధనా మెలుకువలు మరింత మెరుగుపరుచుకోండి



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః** బోధన మెలుకువలు మరింత మెరుగుచుపరుచుకోండని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ ప్రిన్సిపాల్ డా.కె చిట్టి నరసమ్మ అన్నారు. శుక్రవారం కర్నూలు మెడికల్ కళాశాలలోని మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్‌లో యన్‌యంసి గైడ్‌లైన్స్ మేరకు ఎంఈయు కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ డా.సింధియా శుభప్రద ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బోధకులు తమ స్కిల్స్ మరింత మెరుగుపరుచుకుంటు ఉత్తమ ఉపాధ్యాయ వైద్యులుగా మెరుగుపరుచుకుంటారని అందుకే నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలని ఆయనకోరారు. ఈశిక్షణ కార్యక్రమానికి ఎన్ఎంసి నోడల్ సెంటర్ అయిన భాస్కర మెడికల్ కళాశాల అబ్జర్వర్, శాంతిరాం మెడికల్ కళాశాల ఆర్థోఫెడిక్ ప్రొఫెసర్ డా.పశుమర్తి సుజిత్ దేవప్రసాద్ హాజరుకావడం జరిగింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి.ప్రభాకర రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.సాయి సుధీర్, ఎంఈయు సభ్యులు డా.విజయానంద్‌బాబు, డా.విశాల, డా.అరుణ, డా.కుముద, డా.భానుప్రకాష్ వైద్యులు శిక్షణ కొరకు హాజరుకావడం జరిగింది.

# రైతులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం బడి పిలుస్తుంది : టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి**



**ఆత్మకూరు,సెప్టెంబర్24,ప్రభాతవార్త:** రైతులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవడంలో రైతులు ముందుండాలని టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, వ్యవసాయశాఖ సలహ మండలి మాజీ చైర్మన్ కొండలరావులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని డివిజన్ వ్యవసాయశాఖ సంచాలకులు ఏడిఏ ఆంజనేయ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమాని ప్రారంభించారు. ముందుగా రైతులతో ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో రైతులకు అన్ని విదాలుగా నష్టపరిహారం చెల్లించే విదంగా చొరవ తీసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ సిజన్‌లో సాగు చేసిన రైతన్నలకు మొక్కజోన్న, మినుము, మిరప పంటలలో అధిక దిగుబడులు వచ్చే విదంగా వ్యవసాయశాఖ అధికారులుసలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు రైతులకు అందించడం హర్శించదగ విషయమని కొనియడారు. ప్రభుత్వం రైతులకు అందించే సబ్సీడి పరికరాలైన స్ప్రింక్లర్స్, డ్రిప్, పైప్స్ వంటి సబ్సీడిలను రైతులు సద్వినియోగం చేసుకునే విదంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. రైతులు వివిదశాఖల అధికారులతో కలసి పొలం పిలుస్తుంది వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విష్ణువర్దన్‌రెడ్డి, ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత అశోక్‌కుమార్, పశుసంవర్ధకశాఖ అసిస్టేంట్ డైరెక్టర్, ఇంచార్జీ ఏడిఏ అరుణ, హార్టికల్చర్ ఏఓ, రైతు సంఘం నాయకులు బైరాపురం మహెబుబ్‌బాష, టపాల్ అప్రస్ అలి, రిట్రైర్డ్ తహశీల్దార్ రామకృష్ణ, రైతులు, పలుశాఖల అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# తిరుపతి లడ్డును స్వార్థరాజకీయాల కోసం వాడుకుంటున్న సీఎం -ఎస్వీ

**– చింతాలముని నల్లారెడ్డి స్వాములకు ప్రత్యేక పూజలు చేసిన వైసీపీ నాయకులు**



గోనెగండ్ల సెప్టెంబరు 25 ప్రభాతవార్త

తిరుపతి లడ్డును స్వార్థరాజకీయాల కోసం వాడుకుంటు ప్రజలను తప్పుదోవ పట్టించిందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నడని కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని చింతాలముని నల్లారెడ్డి స్వామి దశిమి సందర్భంగా స్వామి వారికి వైసీపీ నాయకులు ఎస్వీ మోహన్‌రెడ్డి,మాజీ కూడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి,బుట్టా శివనీలకంఠ,బుట్టా ప్రతూల్,వీరశైవ లింగాయత్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ రుద్రగౌడ్ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌పథకాలను ఇంత వరకు ఇక్కటి కూడా అమలు చేయలేదన్నారు.ప్రజలల్లో తన పై రోజురోజుకు వ ్యతిరేఖత పెరుగుతుండం వైసీపీని ప్రజలు అచరిస్తుండంతో ముందుస్తు జాగ్రత్తలో బాగంగా తిరుపతి లడ్డు పట్ల ప్రజలలో అసత్య ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని వారన్నారు.వాస్తవాలు వెలుగులోకి ఇచ్చిన రోజున చంద్రబాబును ప్రజలు,దేవుడే శిక్షిస్తాడని వారన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణను సీఎం చంద్రబాబు అపాలని బీజేపీని ఒప్పంచి తీరాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంకు ఇచ్చే మెడికల్ సీట్లు కోటాను వద్దన్న సీఎం చంద్రబాబే నని వారు ఆరోపించారు.గత సీఎం జగన్ హయంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి పథంలో నడిచిందని చంద్రబాబు చెప్పు మోసపు మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నసూరుద్దిన్,మాజీ ఎంపీపీ వేముగోడు కృష్ణారెడ్డి,బందెనవాజ్,మురళినాయుడు,గోవింద్,భాస్కర్‌రెడ్డి,మన్సూర్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లెపల్లిలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం

**– హాజరైన కర్నూలు డిపిఓ నాగరాజానాయుడుతో ఇఓఆర్డీ నరసింహులు..**

**వెల్దుర్తి,సెప్టెంబర్24,ప్రభాతవార్త**



మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో మంగళవారం నిర ్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి కర్నూలు డిపిఓ నాగరాజానాయుడు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన వెల్దుర్తి ఇఓఆర్డీ నరసింహులు,సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు.కరపత్రాలను ప్రజలకు ఆయన అందించారు.100రోజుల పాలన గురించి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో డిపిఓతో పాటు ఇఓఆర్డీ నరసింహులు,వెల్దుర్తి గ్రామపంచాయతీ ఇంచార్జ్ ఇఓ నాగేశ్వరరావు,మల్లెపల్లి పంచాయతీ కార్యదర్శి నిర్మల,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సస్యరక్షణతోనే అధిక దిగుబడులు

**-ఏఓ పవన్ కుమార్**



**వెలుగోడు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః** వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అధ్యక్షతన మండలంలోని గుంతకందాల, అబ్దులాపురం గ్రామాల్లో పొలం పిలుసో ంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం తరువాత మొక్కజొన్న పంటను పరిశీలించి మొక్కజొన్నలో కత్తెర పురుగు మరియు లద్దెపురుగులు నివారణ కోసం సమ గ్ర సస్యరక్షణ పద్ధతుల గురించి రైతులకు పొలం పిలుసో ంది కార్యక్రమంలో భాగంగా సూచనలు ఇవ్వడం జరిగింది. విత్తినప్పటి నుండి 25 రోజుల వరకు గుడ్ల సముదాయానిన ఏరి నాశనం చేయాలి. ఎకరానికి వేపనూనె 10000 పిపిపియం 200 మి.లీ/200 లీటరు నీటిని కలిపి పిచికారి చేయాలి. లింగార్షణ బుట్టలు ఎకరాకు 10 చొప్పున పెట్టుకోవాలి. విత్తిన 40 రోజుల నుండి 60 రోజుల లోపు ఈదశలో యాజమాన్యం చాల ముఖ్యమైనది పురుగు ఆశించిన పంటలో ఈ మందులలో ఏదైనా ఒకదాన్ని పిచికారి చేయాలి. ఎకరాకు స్పైనోసాడ్-70 మి.లి/ ఎకరానికి. రైనాక్సిఫైర్ 80 మి.లి./ఎకరానికి. స్పైనోటరాం 100 మి.లి/ ఎకరాకు. ఎమామెక్టిన్ బెంజోయేట్-80గ్రా. ఎకరాకు.థయేమిధాక్సామ్‌ప్లస్ లామ్డా సైహలోత్రిన్ 100 మి.లి/ ఎకరానికి పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈసూచనలను రైతులకు "రైతు సేవా కేంద్రాల ద్వారా తెలియజేయాలని సిబ్బందిని కోరారు. పొలం పిలుసో ంది కార్యక్రమంలో భాగంగా రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు ఏఓ పవన్ కుమార్, సర్పంచ్ వారు పంపిణి చేశారు. ఈకార ్యక్రమంలో ఏఈఓ సుధారాణి, రైతుసేవా కేంద్రాల విఏఏలు అప్సర్, అంజిత్ కుమార్‌రెడ్డి, గుంతకందాల సర్పంచ్ శివయ్య, రైతులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ముస్లిం మైనార్టీ నాయకుల విరాళం

**– రూ.25,000 నగదును ఎంపికి అందజేత**

**మాధవరం(మంత్రాలయం),సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు వరద బాధితుల సహాయార్థం మంగళవారం విరాళం అందజేశారు.ఎంపి బస్తిపాటి నాగరాజు,మంత్రాలయం ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి చేతులమీదుగా రూ.25,000 నగదునువిరాళంగా అందజేశారు.మైనార్టీ నాయకులైన ఆలంభాష,మాభాష.హరుణ్ తదితరులు అందరూ కలిసి వరద బాధితులను అదుకునే నిమిత్తం ఈ విరాళాన్ని అందించినట్లు నాయకులు తెలియజేశారు.ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నప్పుడే మన జీవితానికి సార్థకం ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి అధిక సంఖ్యలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మీరు నాకు అండగా నిలిచారు..

**: పగిడ్యాలను అభివృద్ధి చేసి చూపిస్తా : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**పగిడ్యాల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ఎవరూ ఊహించని విధంగా ఎన్నికల్లో తనకు ఓటు వేసి అండగా నిలిచారు, ఎమ్మెల్యేగా తన గెలుపునకు ఎంతో కృషి చేసిన పగిడ్యాల మండల ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండి, ఈ మండలంలో ఇప్పటి వరకు ఎవరూ చేయలేని విధంగా అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించి మండల ప్రజల రుణం తీర్చుకుంటానని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన పగిడ్యాలలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో పగిడ్యాల మండలానికి రాజకీయంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడ ఎందరో మహా నాయకులు ఉన్నా నందికొట్కూరు నుంచి పగిడ్యాలకు రావాలంటే ఎన్ని ఇబ్బందులు ఉన్నాయో మండల ప్రజలందరికీ తెలుసన్నారు. గుంతలమయమైన రహదారితో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారిని డబల్ చేసి సమస్య పరిష్కరిస్తానన్నారు. రాజకీయాలకతీతంగా ఎవరికి ఏ సమస్య వచ్చినా పలుకుతానని, అందరికీ అందుబాటులోనే తాను ఉంటానని, ఎమ్మెల్యేగా గెలిచాక తాను ఎక్కడో సుదూర ప్రాంతానికి తన నివాసాన్ని మార్చలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను అందించే పనిలో ఉన్నారన్నారు. అందులో భాగంగా కొత్త పెన్షన్లకు దరఖాస్తులను అక్టోబర్ నెలలో ఆహ్వానిస్తున్నామని, దీపావళి పండుగ నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ మొదలవుతుందన్నారు. పెన్షన్ల ఎంపికలో ముఖ్యంగా భర్త చనిపోయిన మహిళలకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తామన్నారు. అదే విధంగా పక్కాగృహాల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం కేటాయిస్తామన్నారు. పొదుపు మహిళల గ్రూపులకు ఒక్కో గ్రుపునకు వడ్డీ లేకుండా రూ.10లక్షల వరకు రుణసౌకర్యం కల్పిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని, ఈ విషయంలో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. తెదేపా ప్రభుత్వం నూరు రోజుల్లో చేసిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశ్వరి, ఎంపీటిసి చంద్రమోహన్‌నాయుడు, ఎంపిడిఓ రమణ, సీఐ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహశీల్దార్ మురళి, సిడిపిఓ కోటేశ్వరమ్మ, ఎంఈఓలు సుభాన్, మురళీమోహన్‌రెడ్డి, ఏపిఎం శ్రీనివాసులు, ఏపిఓ మద్దిలేటి, ఏఈ వెంకటేశ్వర్లు, ఏఓ జ్యోతికుమార్, తెదేపా నాయకులు పుల్యాల రాజశేఖర్‌రెడ్డి, పుల్యాల వాసురెడ్డి, ఓగిలి శ్రీనివాసులు, షమీన్, మద్దిలేటిగౌడ్, భూషిగౌడ్, డాక్టర్ నాగశేషులు, బొగ్గుల దామోదరరెడ్డి, జనసేన నాయకులు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పోస్టుల భర్తిలో.. నంద్యాల జిల్లాకు సముచిత స్థానం

**: రాష్ట్ర విత్తనాభివృద్దిసంస్థ చైర్మన్‌గా 'దర్మారం'**



నంద్యాల, సెప్టెంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20 నిమినెటెడ్ కార్పరేషన్ పదవుల జాబితాను ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మంగలవారము విడదల చేయగా అందులో నంద్యాల జిల్లా సముచిత స్థానము దీనికి తోడు నాడు బిసి మాట విన్న దర్మవరపు మన్నె సుబ్బారెడ్డికి రాష్ట్ర కార్పరేషన్ పదవి రాష్ట్ర విత్తనాభివృద్దిసంస్థ చైర్మన్‌గా పదవి దక్కింది. దీనితో డోన్ నియోజక వర్గంలో దర్మవరపను అబిమానుల సంబరాలు చేసుకుంటున్నారు. రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి మాటకు విలువ ఇచ్చి ఏకంగా తనే సీటును త్యాగము చేసిన వ్యక్తి దర్మవరపు సుబ్బారెడ్డి నాడు లోకేస్ సూచనతో సీటు త్యాగము చేయడముతో నే డు పదవి దక్కిందని అంటున్నారుజ. అందుకు అనుగుణంగా 20 చైర్మన్ పోస్టులు భర్తి చేయడా మొదటి వరుసలోనే దర్మవరపు మన్నె సుబ్బారెడ్డి పదవిని కట్టబెట్టారు. దీనితో డోన్ నియోజక వర్గంలో సంబరాలు మిన్నంటాయి. మొత్తం మీద ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పార్టి తెలుగు దేశమని మరో మారు రుజ. ఉవు చేశారని సుబ్బారెడ్డి తన అవాబావాన్ని వ్యక్తం చేశారు.

# 5లక్షలు వసూలు చేసిన వైసిపి నాయకుడు

**: లబోదిబో అంటున్న బాదిత ఎఈ**



**నంద్యాల, సెప్టెంబరు 24, ప్రభాతలవార్తప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం అయన చేస్తున్న ఘన కార్యాలయాలకు బహుమానముగా ఏకంగా అతనిని ఉద్యోగము నుండి రిమ్యువ్ చేయడము జరిగింది. అయితే ఈ 5లక్షలు ఇస్తే నీ ఉద్యోకము నీకు ఇపిస్తానిన ఓ వైసిపి నాయకుడుఅతనికి మాయ మాటలు చెప్పి చివరకు అందుబాటులో ఉండటము కాదు కదా పోన్ కూడా రిసీయింగ్ చేయడము లేదని బాదిత ఒఈ గోపినాద్ మీడియా ముందు వాపోయారు. బాదితుడి వివరాల మేరకు హౌసింగ్ కార ఒపరేషన్‌లో ఎఈ గా పని చేస్తున్న గోపినాద్‌నురాష్ట్ర ప్రభుత్వం సర్వీసు నుండి రిమ్యువ్ చేసింది. అయితే అతని తిరిగి ఉద్యోగము ఇప్పిస్తానని ఒక వైసిపి నాయకుడు నమ్మించడముతో ఏకంగా అతనికి రూ 500000లు అందించానని చెప్పారు. మరలా మా ప్రభుత్వమే వైయస్‌అర్ వస్తుందని మోసము చేశాడని ఘరాన మోస పోయి డబ్బులు ఇచ్చానని చెప్పారు. ఉద్యోమగు ఇప్పిస్తాడనే గంపెడు అశతో 5లక్షలు ఇచ్చాను. చివరకు పోన్ కూడి అన్సర్ చేయ్యకుండా మోఖము చాటు వేశాడని వాపోయారు. హౌసింగ్ డిపార్మమెంటులో పని చేస్తున్న నన్ను 2019లో ఉద్యోమగు నుండి రిమూవ్ చేశారని చెప్పారు. సదరు ఉద్యోగము మళ్లి ఇప్పాస్తానిన 5లక్షలు మేరు దోచుకున్నాడని చివరకు మొఖం చాటు వేస్తు పోన్ కూడా ఎత్తడము లేదన్నారు. ఉద్యోగము నుంచి సస్పెడు అయి సర్వం కోల్పోయానని బాదితుడు వాపోయాడు. ఎలాగైన నా డబ్బులు నాకు ఇప్పించండి లేదా ఉద్యోగమైన ఇప్పించమని మీడియానుముందు వాపోయాడు. అటు ఉద్యోమగు పోగొట్టుకుఎని ఇటు కుటుంబనికి దూరమై దర్భుర పరిస్థితులు అనుభవిస్తున్నాడు బాదితుడు. మోసం చేసి డబ్బులు గుంజిన వైసిపి నాయకుడు పై జిల్లా యస్‌పికి పిర్యాదు చేసినట్టు గోపినాద్ చెప్పారు. నాకు 5లక్షలు ఇవ్వక పోతే అత్మహత్యనే శరణ్యమని వాపోయారు.

# జిల్లాలో పర్యాటక ప్రాంతాల రోడ్లకు రూ.3.33 కోట్లు మంజూరు

**– జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా**



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః** పర్యాటక అభివృద్ధిలో భాగంగా జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు రూ.3.33 కోట్లతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలోని అన్ని పర్యాటక ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన డిస్ప్లే బోర్డును జిల్లా కలెక్టర్ అవిష్కరించారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాటా ్లడుతూ కర్నూలు జిల్లాలో ఉన్న మతపరమైన పర్యాటక ప్రాంతాలు, ఎకో టూరిజం స్పాట్స్, హెరిటేజ్ టూరిజం ప్రాంతాల వివరాలు ప్రజలకు సమగ్రంగా తెలిసేలా ప్రదర్శన బోర్డులను ఏర్పాటు చేసి అన్ని పర్యాటక ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. తొలుత కలెక్టరేట్‌లోని ఈ బోర్డును ప్రదర్శిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు రూ.3.33 కోట్లతో అప్రోచ్ రోడ్లు, సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమాలకు ప్రాధాన్యత..

**– గుండం శివరామిరెడ్డి**



**మిడుతూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తుందని టీడీపీ నాయకుడు గుండం శివరామిరెడ్డి అన్నారు. మండలంలోని జలకనూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా చెత్త బుట్టలను ఇంటింటికి తిరుగుతూ గుండం శివరామిరెడ్డి, అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండం శివరామిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సీఎం చంద్రబాబునాయుడు పరిపాలన కొనసాగిస్తున్నాడన్నారు. ఇప్పటికే వంద రోజులపాలనలో తెలుగుదేశం పార్టీపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం పెరిగిందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. ఏదేమైనా భవిష్యత్‌లో గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అభివృద్ధి పనుల్లో వేగవంతం కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హసీనా, అంగనన్‌ఆడీ సూపర్‌వైజర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనికీ చేసిన ఎంఎల్‌ఏ భూమా అఖిలప్రియ

**: మెను పాటించక పోతే చర్యలు**

**నంద్యాల, సెప్టెంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి** అళ్లగడ్డ ఎంఎల్ ఏ భూమా అఖిలప్రియ అకస్మికంగా బాగ్యనగరము ఉన్న పాఠశాలను తనికీ చేసి అక్కడ విద్యార్థి. విద్యార్థులకు అందిస్తున్న మధ్యహ్న బోజన తీరు చూసిఒ అగ్రహాము వ్యక్తం చేశారు. మంగళవారము అళ్లగడ్డ నియోజక వర్గంలోని బాగ్యనగరు పాఠశాలను ఎంఎల్ఏ భూమి అఖిలప్రియ అకస్మికంగా తనికీ చేశారు. అక్కడ పాటశాల్లో ఒక నిమిషము పాటు అమె ఉద్యాయురాలుగా పాఠాలు బోదించారు. అనంతరము మధ్యహ్న బోజన టైమ్‌లో విద్యార్థులకు పాఠశాల్లో అందిస్తున్న తీరును పరిశీలించారు. పిలల్లకు నాణ్యమైన బోజనలు అందించక పోతే చర్యలు తప్పవిన హెచ్చరించారు. మీ పిల్లలకు అయితే ఇలాంటి బోజనము అందిస్తారా అంటు అగ్రహించారు. పాఠశాలో ఉన్న అన్ని కాలసు రూములకు వెల్లి



పిల్ల సమస్యలను అడిగి తెలసుకుని బాలికలల టియిలెట్ పరిగా ఉన్నాయా లేవా తెలసుకుని ఏమైనా మీకు అసౌకర్యాలు ఉంటే నా దృష్టికి తీసుకుని రమ్మని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు చెప్పడము జరిగింది. ఎంఎల్ఏతో పిల్లలు మాట్లాడుతూఏ క్లాస్‌రూంలో ప్యాన్‌లు లేవని బిల్డ్ ంగ్ కొన్ని చోట్ల పాడుబడిందని స్కూలు కాంపోండు వాల్ సరిగా లేదని వర్షము వస్తే గ్రౌండు మొత్తం బురద మయం అవుతుందని చెప్పాగా అన్ని సమస్యలు తీరుస్తానిన అన్ని రూంలో ప్యాన్‌లు వేయిస్తానని చెప్పారు.

# నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం

**– ఎంపి నాగరాజు, ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి**



**చిలకలడోణ(మంత్రాలయం), సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి సస్యశ్యామలం చేస్తామని ఎంపి బస్తిపాటి నాగరాజు, ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరాస్యత, అభివృద్ధిలో మ ంత్రాలయం నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అందరికీ పనులు చేయాలన్నారు. అంతకుముందు గ్రామంలోని వాల్మీకివిగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇంటింటికీ తిరుగుతూ వందరోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి, జనసేన లక్ష్మణ్ణ, యేసేపు, ప్రత్యేకాధికారి నారాయణమూర్తి, ఎంపిడిఓ మణిమంజరి, సిఐ రామాంజులు, ఎస్ఐ విజయ్ కుమార్, మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య, చావడి వెంకటేష్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానించిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు

**బనగానపల్లె, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** పట్టణంలోని తెలుగుపేట ఎంపిపి స్కూల్ నందు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎన్.ప్రతాప్‌ను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై ఉన్నతాధికారుల నుంచి ప్రశంసపత్రం, అవార్డు అందుకోవడం పట్ల మంగళవారం ఎంఎస్‌పీ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు పెద్ద మునయ్య మాదిగ, ఎర్రన్న మాదిగ, నారాయణ మాదిగ ఆధ్వర్యంలో బనగానపల్లె ఎస్ఐ దుగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎన్.ప్రతాప్‌ను పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దుగ్గిరెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని ఈ వృత్తి అందరి భవిష్యత్తులను తీర్చిదిద్దే పవిత్రమైన కార్యక్రమన్నారు. ఇటువంటి సన్మాన కార్యక్రమాలకు నన్ను ఆహ్వానించినందుకు ఎమ్మార్ ్పఎస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నా చిన ్ననాటి జీవితంలోని సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని ఆయన తెలిపారు. పిల్లల్లోని అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని నింపే ఆదర్శమూర్తులు గురువులని తెలిపారు. ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు మూలింటి పెద్ద మునయ్య మాదిగ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రతాప్ మొదటి నుంచి వివిధ ఉద్యమాల్లో, సేవా కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, సీపీఐ నాయకులు సుబ్బారెడ్డి, సంజీవులు, యాదవ సంఘం నాయకులు రంగస్వామి, బలిజ సంఘం నాయకులు రాము, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు కత్తి ఓబులేసు, అవుకు మండల అధ్యక్షులు మద్దిలేటి మాదిగ, కొలిమిగుండ్ల నాగేశ్వరరావు మాదిగ, పైఇంటి రామకృష్ణ మాదిగ, పసుపల నాగన్న, పసుపల వెంకటరాముడు, యాగంటిపల్లె నాగమద్దిలేటి, జెట్టి మద్దిలేటి, పలుకూరు బాలసుబ్బి, యాగంటిపల్లె శ్రీను, జి.రాజశేఖర్, నందవరం వెంకటరాముడు, యనకండ్ల తాటికాయల తిరుపాలు, అంబాపురం గోపాల్, కృష్ణగిరి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల పరిపాలనలో ప్రజలకు వంద పనులు చేసిన చరిత్ర టిడిపిదే

**: 8వ వార్డు కౌన్సిలర్ మిట్టకందాల మహ్బూతుల్లా**

**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో ఇది మంచి ప్రభుత్వం**



**ఆత్మకూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వంద రోజుల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో ప్రజలకు వంద పనులు చేసిన చరిత్ర టిడిపి ప్రభుత్వానికే దక్కిందని ఆత్మకూరు పురపాలక సంఘం 8వ వార్డు కౌన్సిలర్ మిట్టకందాల మహ్బూతుల్లా పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వార్డు పరిధిలో సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు, బూత్ కన్వీనర్లు, క్లస్టరు ఇంచార్జీలతో కలసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మిట్టకందాల మహ్బూతుల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల మ్యానిపెస్టోలో ఇచ్చిన హమీలను నేరవేర్చుకుంటూ పరిపాలన కొనసాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిరుద్యోగులకు మెగా డిఎస్సీ, ఆకలితో ఇబ్బంది పడే పేదలకు రూ.5లకే బోజన వసతులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో అన్న క్యాంటిన్‌లను ప్రారంభించడం గొప్ప విషయమని అన్నారు. వీటితో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు 1వతేదిన జీతాలు చెల్లిస్తు వీరితో పాటు వృద్దులకు, వికలాంగులకు, వితంతులకు పెన్షన్ ఒకే రోజు అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. భారీ వర్షాలతో సర్వం కోల్పోయిన విజయవాడ వరద బాధితులకు అండగా నిలచి ప్రతి చిన్న విషయంలో నేను ఉన్ననంటు వరద బాధితులకు దైర్యం నింపి ముందుకు వెళ్లిన చరిత్ర టిడిపి ప్రభుత్వానికే దక్కిందని కొనియడారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో గ్రామీణ ప్రాంతాలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ది పనులను చేపట్టే విదంగా శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. వీటితో పాటు మున్సిపాలిటి అభివృద్ది కోసం వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు అభివృద్ది సంక్షేమంపై టిడిపి పరిపాలన కొనసాగించే విదంగా ఉరకలు వేస్తుందని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేస్తూ ప్రజల కోసమే సంక్షేమ పథకాలు అందించి వంద రోజుల పరిపాలనలో టిడిపి ప్రభుత్వం మరో చరిత్ర సృష్టించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఆడ్మిన్ నాగూర్‌ఖాన్, అశోక్, ఆయాజ్, ప్రకాష్, దాసు, 8వ వార్డు ఇంచార్జీలు అమలాపురం షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**– ఇది మంచి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం**

**– ఆలూరు తేదేపా ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్**



**హోళగుంద, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశం పార్టీ, కూటమి పార్టీతోనే సాధ్యమవుతుందని ఆలూరు తేదేపా ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన హోళగుందలోని స్థానిక మురళీ రైస్‌మిల్‌లో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో వీరభద్రగౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ఖజానాను జగన్‌మోహన్‌రెడ్డి దివాళా తీయించారన్నారు. మొదటి వంద రోజుల్లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రూ.250లు పెన్షన్ పెంచడం తప్ప ఇతర హామీలు అమలు చేయలేదన్నారు. మళ్లీ అధికారంలోకి జగన్ వచ్చి ఉంటే కరెంట్ చార్జీల బాదుడు, కరెంట్ కోతలు పెరిగేవని, వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ ఉండేదికాదని విమర్శించారు. రూ.3వేలకే పింఛన్ పరిమిమై ఉండేదన్నారు. కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ప్రభుత్వం ఏర్పడగానే వృద్దులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు పెంచి పెన్షన్ అందిస్తున ్న ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. చంద్రన్న చల్లని పాలనతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నరన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అంత అవినీతిమయమని, చివరికి ఎంతో పవిత్ర తిరుపతి లడ్డూ విషయంలో కూడా అవినీతికి పాల్పడిన ఘనత వైసీపీ ప్రభుత్వనిదన్నారు. రైతుల మెడ పై కత్తి పెట్టి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను అమలు చేసే విధంగా వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశారని గుర్తు చేశారు. అనంతరం అధికారులతో కలిసి బీసీ కాలనీలోని ఇంటింటికి వెళ్లి మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించి కరపత్రాలను పంపిణీ చేశారు. అదే విధంగా పొలం పిలుస్తుంది కార్యక్రమం వీరభద్ర గౌడ్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ పంట సంరక్షణ కొరకు తరుచు మండల సచివాలయం పరిధిలో వ్యవసాయాధికారులను సంప్రదిస్తూ సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చలవాది రంగమ్మ, మాజీ సర్పంచ్ రాజపంపన గౌడ్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతి, టీడీపీ సీనియర్ నాయకుడు ఎర్రిస్వామి, తుంబలం గాది లింగప్ప, డివిజనల్ ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, ఏపీవో భక్తవాత్సల్యం, ఆలూరు వ్యవసాయ ఏడీఏ సునీత, కరూ ్నలు ఏడీఏ వేదమణి, మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోక్‌దల్, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, ఎంపిడివో సుహాసనమ ్మ, మోయిన్, జాకీర్, అబ్దుల్ సుభాన్, అద్రుమాన్, కూటమి నాయకులు బీజేపీ ప్రసాద్, జనసేన అశోక్, బుడగజంగాల రామాంజి, మంజునాథ, ఎర్రిస్వామి, వలి, గోవిందు, అయ్యప్ప, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికి చేసిన అప్పు తీర్చలేక

**– ఉరి వేసుకొని వ ్యక్తి ఆత్మహత్య**

**గోనెగండ్ల సెప్టెంబరు 25 ప్రభాతవార్త**

ఇల్లు కట్టుకొవడానికి ఎనిమిది లక్షలు అప్పుచేసి ఆ చేసిన అప్పును కట్ట లేక ఆత్మహత్య చేసుకున్న ఘటన పెద్ద మరివీడు గ్రామంలో చోటు చేసుకుంది. గోనెగండ్ల పోలీసులు అందించిన సమాచారం మేరకు నందవరం మండలం కనకవీడు పేట గ్రామానికి చెందిన బోయ సీతారాముడు(32) గత ఆరేళ్ల క్రితం పెద్దమరివీడు గ్రామానికి చెందిన బోయ మునిం ద్రమ్మతో పెళ్లి జరిగింది. వీరి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇరువురు కూలీ పని చేసి జీవనం సాగించేవారు. అయితే వీరి స్వంత ఇల్లు కట్టుకొవాలనే కోరిక ఉండటంతో ఎనిమిది లక్షల అప్పుచేసి కనవీడు పేటలో ఇట్లు కట్టుకున్నారు. కాగా చేసిన అప్పును ఎలా తీర్చాలో అర్థం కాలేదు. దీంతో ప్రతి రోజు తన భార్యతో బాధపడేవాడు. అయితే సీతారాముడు గోనెగండ్ల దశిమి సందర్భంగా తన భార్య మునింద్రమ్మ స్వంతగ్రామమైన పెద్దమరివీడుకు నాన్నవచ్చారు. అదే రోజు రాత్రి సీతారాముడు తన తండ్రి అయిన లచ్చప్పకు ఫోన్ చేసి తాను చేసిన అప్పులు ఏలా తీర్చలో అంతుచిక్కడం లేదు నేను ఎదో విధంగా ఆత్మహత్య చేసుకుంటానని తండ్రికి చెప్పాడు. అనంతరం తండ్రికి అనుమానం వచ్చి కొడుకు సీతారాముడికి ఫోన్ చేస్తే తగలకు పోవడంతో కోడలు మునింద్రమ్మ ఫోన్ చేసి విషయం చెప్పాడు. మునింద్రమ్మ కూడా సాయంత్రం ఇంటి నుంచి బయట పోయాడు ఫోన్ పనిచేచడలేదని చెప్పడంతో అనుమానం వచ్చి మంగళవారం ఉదయం గ్రామ చుట్టు పరిసరాలలో వెతకగా పార్లపల్లి రస్తాలో ఇషాక్ పొలం దగ్గర తుమ్మ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాట్లు తెలిపారు. మృతికి తండ్రి లచ్చప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దార్యప్తు చేస్తున్నట్లు సీఐ గంగాదర్ తెలిపారు.



# తిరుమల పవిత్రతను కాపాడండి - కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎస్వీ

**కర్నూలుకలెక్టరేట్, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైనటువంటి తిరుమలను స్వార్థ రాజకీయాల కోసం లాగడం దురదృష్టకరమని కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎస్వీ కాంప్లెక్స్‌లోని పార్ ్టీ కార్యాలయం నందు జరిగిని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన వంద రోజుల పరిపాలన గురించి ఇది మంచి ప్రభుత్వమంటూ ప్రచారం చేసుకుంటున్నారని కాని ప్రజల్లో ఇది మోసపూరిత ప్రభుత్వమని ప్రజలు అభిప్రాయపడుతున్నారని తెలిపారు. ఎన్నికల వాగ్ధానాల్లో అమలులో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు మాట ఇచ్చి వంద రోజుల పరిపాలనలో ఒక్క పథకాన్ని కూడా ప్రజలకు ఇవ్వలేదని ఈ విధంగా ప్రజల్లోకి వెళితే ప్రజలను నిలదీస్తారని గ్రహించి కలియుగ ప్రత్యక్ష దైవమైనటువంటి వెంకటేశ్వరస్వామి లడ్డూ పై రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. మన ప్రభుత్వం మంచి ప్రభుత్వమని డబ్బా కొట్టుకోవడం తప్ప ప్రజలకు ఎటువంటి మేలు చేయలేదని పైగా ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా లడ్డూ వ్యవహారం నడిపించి కేవలం రాజకీయ స్వార్థం కోసం దేవుడిని లాగడం దారుణమని తెలిపారు. అలాగే వైసీపీ ప్రభుత్వంలో లడ్డూ వ ్యవహారంలో మోసం జరిగిందని ఆరోపిస్తున్నందున అప్పటి టీటీడీ చైర్మన్లు అయినటువంటి వై.వి.సుబ్బారెడ్డి సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేయడం జరిగిందని అలాగే భూమన కరుణాకర్‌రెడ్డి తిరుమలలో ప్రమాణం చేశారని అలాగే వైసీపీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రధానికి లేఖ రాసి తిరుమల పవిత్రతను కాపాడే విధంగా లడ్డూ వ్యవహారం పై విచారణ చేయాలని కోరారన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మరియు కోడుమూరు వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సతీష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

